రాంగోపాల్‌పేట్ డివిజన్ అంబేద్కర్‌నగర్ డబుల్ బెడ్‌రూం ప్రాంగణంలో గౌస్య అజం దస్తగీర్ దర్గాలో గ్యార్వీ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణ, స్థానికులు ఫరీద్‌ఖాన్, షరీపుద్దీన్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.
– బేగంపేట్

బంజారానగర్‌కాలనీలో మహిళా మేళా

బొల్లారం, డిసెంబర్ 15: తిరుమలగిరి బంజారానగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ పార్కులో మహిళా మేళా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి హాజరయ్యారు. మేళాలో వస్త్రాలు, కృత్రిమ ఆభరణాలు, ఫుడ్ కోర్టు, మహిళల ఫ్యాన్సీ వస్తువులు ప్రదర్శనలో ఉంచారు. కార్యక్రమంలో కార్యదర్శి నరసింహ, కన్వీనర్ వైవీ రావు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి నిత్య నూతనమైనది

చిక్కడపల్లి, డిసెంబర్ 15: భారతీయ సంస్కృతి నిత్యనూతనమైనదని ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ అధ్యక్షుడు డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే అన్నారు. దోమలగూడలోని రామకృష్ణ మఠంలో స్వామి రంగనాథానంద 116 జయంతికి ఆయన హాజరయ్యారు. ఇండియన్ కల్చరల్ అండ్ ఇట్స్ సాఫ్ట్ పవర్ స్ట్రెంత్ అంశంపై ఆయన ప్రసంగించారు. సర్వ మానవ, సర్వ ప్రాణకోటి శ్రేయస్సు కోరుకునే భారత్ అనాదిగా విశ్వాసానికి మిత్రుడిగా ఉందన్నారు. యోగా, ఆయుర్వేదం, అధ్యాత్మికం అనేది భారత్ ప్రంచానికి అందించిన వరాలు అని ఆయన చెప్పారు. రామకృష్ణ మఠం అధ్యక్షుడు స్వామి బోధమయానంద మాట్లాడుతూ హైదరాబాద్ రామకృష్ణ మఠం తొలి అధ్యక్షుడిగా, మఠం మిషన్ 13వ సర్వాధ్యక్షుడిగా స్వామి రంగనాథానంద తన పనితీరు, వ్యక్తిత్వంతో లక్షలాది మందికి స్ఫూర్తినివ్వడమే రామకృష్ణ మఠం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో దేశంలోని నలుమూలల నుంచి వచ్చిన రామకృష్ణ మఠం వివిధ శాఖల స్వాములు, భక్తులు వలంటీర్లు పాల్గొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

ముషీరాబాద్, డిసెంబర్ 15: మధు స్వరమాలిక తృతీయ వార్షికోత్సవం సందర్భంగా నవరస సుమమాలిక పేరిట ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది. గాయకులు అలపించిన మధురగీతాలు రంజింపజేశాయి. కార్యక్రమంలో సినీ నటుడు ఉత్తేజ్ పాల్గొని సినీ సంగీత దర్శకుడు శ్రీసాయిదేవ్, శ్రీరమణ, శ్రీమణి బహుద్దూర్‌కు పురస్కారంతో సత్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఆర్ కుమార్, రాణిసింగ్, కళ గా కృష్ణమోహన్, రాజేశ్, మణికుమార్, మధు స్వరమాలిక అధ్యక్షురాలు ఉమామాధవి, ఆర్గనైజర్ శ్రీనివాస్, ఫల్గుణ్, సింహాద్రి, శ్రీకాంత్, శైలజ, శివాణి, ఆదిత్య, మాధవి పాల్గొన్నారు.

డీజే సీజ్ చేసిన పోలీసులు

జవహర్‌నగర్, డిసెంబర్ 15: అత్యధిక సౌండ్ పెట్టడం చట్టవిరుద్ధమని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదయ్య హెచ్చరించారు. జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి రేణుకాఎల్లమ్మ కాలనీలో డీజేను సీజ్ చేశారు. ఎస్‌హెచ్‌వో వివరాల ప్రకారం జవహర్‌నగర్ కార్పొరేషన్ రేణుకా ఎల్లమ్మకాలనీలో చుట్టుపక్కల వారికి ఇబ్బంది కలిగేలా శనివారం రాత్రి డీజే సౌండ్ పెట్టి డ్యాన్సు చేస్తున్నట్లు స్థానికులు 100కు డయల్‌కు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు డీజే బండి యజమాని సంపత్, ఆర్గనైజర్ దేవయ్యను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచిత సేవలు వినియోగించుకోవాలి

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్



అంబులెన్స్ సేవలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, డిసెంబర్ 15: ఉచిత అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయం వద్ద సనత్‌నగర్‌కు చెందిన కిస్మత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనత్‌నగర్ డివిజన్ ప్రజల కోసం ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న కిస్మత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా అంబులెన్స్ సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. సనత్‌నగర్ డివిజన్ ప్రజల అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సేవల కోసం 80961 88429 నంబర్‌ను సంప్రదించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు నిస్సార్ అహ్మద్, సయ్యద్ అఖిల్, మైనార్టీ నాయకులు జమీర్, నోమాన్, వసీం ఇలియాన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సీతాఫల్‌మండిలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

సికింద్రాబాద్, డిసెంబర్ 15: సీతాఫల్‌మండి కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం సాయంత్రం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను అధికారులు, కార్పొరేటర్లతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీతాఫల్‌మండితో పాటు సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నంగా నిలిచిన ప్రాజెక్టులు తమ హయాంలోనే ప్రారంభమయ్యాయని తెలిపారు. కుట్టివెల్లోడి ప్రభుత్వ ఆసుపత్రి కొత్త భవనాల నిర్మాణానికి దాదాపు రూ.12 కోట్ల మేర నిధులను గతంలోనే మంజూరు చేయించామని వివరించారు. పనులు చురుకుగా చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. నిర్ణీత వ్యవధిలో, నాణ్యతను పాటిస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కుట్టివెల్లోడి ఆసుపత్రిని కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా తీర్చి దిద్దాలని పద్మారావుగౌడ్ సూచించారు. మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిగా ఈ ప్రాంగణాన్ని తీర్చిదిద్దాలని అధికారులను నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు హేమ, శైలజ, సునీత, ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో ఘనంగా దత్త జయంతి

సికింద్రాబాద్, డిసెంబర్ 15: దత్తాత్రేయ జయంతిని సికింద్రాబాద్‌లోని పలు ఆలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. పలు ఆలయాల్లో పూజలు జరిగాయి. పలు ఆలయాల్లో భక్తులకు అన్నదానం చేశారు. సికింద్రాబాద్ కార్పొరేటర్లు, నాయకులు పలు ఆలయాల్లో పూజల్లో పాల్గొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని డివిజన్లలో చిలకలగూడ, వారాసిగూడ పోలీస్ స్టేషన్ల పరిధిలో సీఐలు అనుదీప్, సైదులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నాయకులు, నగర మాజీ మేయర్ కార్తికరెడ్డి, కార్పొరేటర్లు హేమ, మాజీ కార్పొరేటర్లు ఆదం విజయ్‌కుమార్, చిలకలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, నాయకులు చంద్రారెడ్డి, పవన్, చారి, కరాటే రాజులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు నాగలీల, శ్రీనివాస్, రాజు ఆనంద్, రాజు ఆనంద్, వివేకానంద్, జెరిపోతుల శ్రీనివాస్, హరి మాధవన్, గోపాల్ వ్యాస్, రవిప్రసాద్ గౌడ్, కరాటే రాజు, గడ్డం ప్రసాద్, ఆర్‌వీఎల్ఎన్ ప్రసాద్, కమిటీ సభ్యులు రాముచారి, దొబ్బ మహేశ్, బక్క మహేశ్, రాజు, రాజేశ్ పాల్గొన్నారు. ఇందిరానగర్‌కాలనీలోని లక్ష్మి కమలాత్మిక ఆలయం వద్ద భక్తులకు ఆలయ చైర్మన్ సందీప్ అన్నదానం చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీతాఫల్‌మండి దత్తాత్రేయ ఆలయంలో పూజల్లో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ హేమ, నాయకులు

అనారోగ్యంతో బీఆర్ఎస్ కార్యకర్త భర్త మృతి

నివాళులర్పిస్తున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

అడ్డగుట్ట, డిసెంబర్ 15: తార్నాక డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అనిత భర్త బి.హరినాథ్(53) అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గీతాదయాకర్, పాలకూర శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

కార్పొరేట్లకు అనుకూలంగా కేంద్ర విధానాలు

టీయూసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చార్లెస్ జార్జ్, రాజేశ్ తదితరులు

చిక్కడపల్లి, డిసెంబర్ 15: కేంద్రలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా వ్యతిరేక విధనాల్లో మార్పు రాకపోగా మరింత వేగంగా కార్పొరేట్లకు అనుకూల విధానాలను అమలు చేస్తోందని టీయూసీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చార్లెస్ జార్జ్ మండిపడ్డారు. బాగ్ లింగంపల్లి ఓంకార్ భవన్‌లో మూడు రోజుల పాటు జరిగిన టీయూసీఐ 5వ అఖిల భారత మహాసభలు ఆదివారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూల చట్టాలను రూపొందిస్తోందని ఆరోపించారు. కార్మిక వర్గాన్ని సమైఖ్య పరిచి పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న చట్టాలు, హక్కులను నిర్వీర్యం చేయడం దారుణమని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఫ్రెడ్డీ కెథాజత్, ప్రధాన కార్యదర్శిగా చార్లెస్ జార్జ్, కార్యదర్శులుగా ఆదేశ్ బన్సోడే, మరీద్ బాబు, బద్రీప్రసాద్, మిశ్రా, డి.రాజేశ్, కోశాధికారి టీబీ మినీ, కార్యవర్గ సభ్యులుగా రారేశ్‌వర్మ, కుమార్‌ను ఎన్నుకున్నారు.

ఎస్సీఆర్పీఎస్ మహిళా అధ్యక్షురాలిగా నాగలక్ష్మి

నాగలక్ష్మికి నియామకపత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్‌బాబు

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 15: షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మహిళా విభాగం బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షురాలిగా నిమ్మ నాగలక్ష్మి నియమితులయ్యారు. సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు డి.సుదర్శన్‌బాబు ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. ఎస్సీ మహిళలను చైతన్య పరచి, వారి హక్కులపై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. తనపై నమ్మకంతో మహిళా అధ్యక్షురాలిగా నియమించినందుకు నాగలక్ష్మి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బట్టు, మిద్దె లింగం, నగర ఉపాధ్యక్షుడు కుర్మ మహేందర్, సనత్‌నగర్ అధ్యక్షుడు రాపాక అశోక్ నాగలక్ష్మిని ఈ సందర్భంగా అభినందించారు.

ఆత్మీయులు గ్రంథావిష్కరణ

ముషీరాబాద్, డిసెంబర్ 15: కమలాకృష్ణ కళాకౌముది, కుసుమ ధర్మన్న కళాపీఠం సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి గానసభ కళాసంగీత నాట్య వేదికలో అమెరికా–హైదరాబాద్–2, ఆత్మీయులు, శ్రీశంభు లింగేశ్వర శతకం గ్రంథాల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య వెల్దండ నిత్యానందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ బి.జయరాములు రచించిన అమెరికా–హైదరాబాద్–2, ఆత్మీయులు, శ్రీశంభు లింగేశ్వర శతకం గ్రంథాలను ఆవిష్కరించారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆచార్య పి.వారిజా రాణి, బి.సుశీల, దశరథ రామయ్య, సోమయ్యశాస్త్రి, రాధా కుసుమ, కమలా కృష్ణకళాకౌముది ప్రధాన కార్యదర్శి బి.ఛాయాదేవి పాల్గొన్నారు.

గ్రంథాన్ని ఆవిష్కరించిన ఆచార్య వెల్దండ నిత్యానందరావు, కసిరెడ్డి వెంకటరెడ్డి

రామకృష్ణకు ఎస్పీబీ సంగీత పురస్కారం

గాయకుడు రామకృష్ణను సత్కరిస్తున్న చైర్మన్ వ్యాసకృష్ణ, రచయిత్రి వెంకట మాధవీలలిత

ముషీరాబాద్, డిసెంబర్ 15: వంశీ ఆర్ట్ థియేటర్స్–వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో వైఎస్ రామకృష్ణ బృందం బాలు పాటకు పట్టాభిషేకం పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని అలరించింది. గాయనీ, గాయకులు అలపించిన మధురగీతాలు శ్రోతలను రంజింపచేశాయి. ఈ కార్యక్రమంలో వంశీ ఫెస్టివల్స్ ఉగాండా చైర్మన్ డాక్టర్ బూరుగుపల్లి వ్యాసకృష్ణ, రచయిత్రి డాక్టర్ వెంకట మాధవీలలిత ముఖ్య అతిథులు పాల్గొని వైఎస్ రామకృష్ణకు ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం సంగీత పురస్కారం ప్రదానం చేసి, అభినందించారు. వంశీ సంస్థల వ్యవస్థాపకుడు వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెన్నేటి సుధాదేవి, సుంకరపల్లి శైలజ, శంకర్ రవీంద్రనాథ్, మణిబాబు, రమణమూర్తి, రాధారాణి, పద్మశ్రీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

మహ్మదీయ బైతుల్ మాల్ బస్తీ కమిటీ ఎంపిక



నూతన కమిటీని అభినందిస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, డిసెంబర్ 15: సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని మహమూద్‌గూడ మహ్మదీయ బైతుల్ మాల్ సేవా సంస్థ నూతన బస్తీ కమిటీని సభ్యులు ఆదివారం ఎన్నుకున్నారు. అలాగే నూతన కార్యాలయాన్ని కార్పొరేటర్ హేమ ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని కార్పొరేటర్ సన్మానించారు. అధ్యక్షుడిగా అబ్దుల్ అజీజ్ నేతృత్వంలోని కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా ఎంఏ అజీం, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మొయినుద్దీన్, మహ్మద్ ఖమ్రుద్దీన్, ఎంఏ అస్గర్, ఎంఏ ఫహీం, అబ్దుల్ హమీద్, సయ్యద్ ముజీబ్, ఎంఏ ఖదీర్ సభ్యులను ఎన్నుకున్నారు. సంస్థకు కోసం కృషిచేస్తున్న మహ్మద్ అనీస్, జాకీర్, అర్షద్, ముఖీంను ఆమె అభినందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధులకు చీరలు, దుప్పట్లు అందజేత

వృద్ధులు, మహిళలకు చీరలను అందజేస్తున్న బెనర్జీ

దుప్పట్లు అందజేస్తున్న డాక్టర్ సంజీవ్‌కుమార్

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 15: అడ్రియెల్ చారిటబుల్ ట్రస్ట్ తరపున బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని రామస్వామి కాంపౌండ్‌లో పేద మహిళలు, వృద్ధులకు చీరలు అందజేశారు. ట్రస్ట్ వ్యవస్థాపక డైరెక్టర్ పీపీ బెనర్జీ మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ప్రతిఏటా డిసెంబర్‌లో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్యులు మాధురి, శాన్, జాషువ, భానుప్రకాశ్, బాబు, చిన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ..

వృద్ధులకు పద్మారావునగర్‌లోని స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలికి అల్లాడుతున్న వారికి దుప్పట్లు, స్వెటర్లను అందజేశామని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వై.సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని తెలిపారు.

ఓపెన్ టోర్నమెంట్ పోటీలు

పోటీలను ప్రారంభించిన కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్

బొల్లారం, డిసెంబర్ 15: న్యూ బోయిన్‌పల్లి ప్లే గ్రౌండ్‌లో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో ఓపెన్ టోర్నమెంట్ సీజన్–3 పోటీలను ఆదివారం కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన ప్రతాప్ ప్రారంభించారు. అనంతరం విజేత జట్టుకు రూ.25వేలు, రన్నర్ జట్టుకు రూ12వేల నగదు బహుమతి అందజేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శరత్, తరుణ్, సాయి, ప్రతాప్, అనిల్, శ్రీకాంత్, బాలు, వరప్రసాద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరుల అభివృద్ధికి తోడ్పాటును అందించాలి

శామీర్‌పేట, డిసెంబర్ 15 : కుమ్మరి సంఘం అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన కార్యదర్శి దయానంద్, ఉపాధ్యక్షుడు వీరేశం అన్నారు. మూడుచింతలపల్లి మండల కుమ్మరి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా కుమ్మరి సంఘం 2025 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమ్మరి సంఘం అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మూడుచింతలపల్లి మండల కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా నెల్లుట్ల బల్‌రామ్, ఉపాధ్యక్షులుగా రుద్రం మధు, ప్రధాన కార్యదర్శిగా కొరిపల్లి నరేశ్, కోశాధికారి నర్సింలు, సలహాదారులుగా మహేశ్, చిన్న సత్యనారాయణ, కరుణాకర్, శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడిగా లక్ష్మణ్, యూత్ ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రవి, ఆంజనేయులు, సభ్యులు, మహిళలు ఉన్నారు.

సజావుగా గ్రూప్–2 పరీక్షలు

మారేడ్‌పల్లి, డిసెంబర్ 15: సికింద్రాబాద్ పీజీ కళాశాలలో గ్రూప్–2 పరీక్షలు ఆదివారం సజావుగా జరిగాయి. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు రెండేసి సెషన్లలో పరీక్షలు కొనసాగాయి. పరీక్ష కేంద్రంలోకి ఉదయం 9:30 నుంచే అభ్యర్థుల హాల్ టిక్కెట్లను పరిశీలించి అనుమతించారు. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు కళాశాల పరిసర ప్రాంతాల్లో రద్దీగా మారింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నార్త్‌జోన్ పోలీసులు బందోబస్తును నిర్వహించారు. పరీక్ష కేంద్రాన్ని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు.